# Visit of Minister of State for External Affairs, Dr. Rajkumar Ranjan Singh to Jakarta, Indonesia

August 27, 2022

## ఇండోనేషియాలోని జకార్తాలో విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి డా. రాజ్‌కుమార్ రంజన్ సింగ్ పర్యటన

ఆగస్ట్ 27, 2022

విదేశీ వ్యవహారాలు మరియు విద్యా శాఖ సహాయ మంత్రి (ఎంఒఎస్), ఆసియాన్ (ASEAN) సెక్రటేరియట్‌కు అధికారిక పర్యటన కోసం 2022 ఆగస్ట్ 28-29 తేదీల్లో ఇండోనేషియలోని జకార్తాలో పర్యటించనున్నారు. ఆసియాన్ సెక్రటేరియట్ అలాగే ఇండోనేషియాకు ఇది ఆయన మొట్టమొదటి పర్యటన. ఈ పర్యటన సందర్భంగా, ఎంఒఎస్ ఆసియాన్ సెక్రటేరియట్‌లో సమావేశాల్లో పాల్గొనడంతో పాటు ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి భేటీలను నిర్వహించనున్నారు అలాగే ప్రవాస భారతీయులతో సంభాషించనున్నారు.

ఈ పర్యటన సందర్భంగా, ఆసియాన్-భారత్ చర్చల సంబంధాల యొక్క 30వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, ఆసియాన్ సెక్రటరీ జనరల్ శ్రీ లిమ్ జాక్ హోయితో కలిసి ఎంఒఎస్ ఆసియాన్-భారత్ నెట్‌వర్క్ ఆఫ్ యూనివర్సిటీ (ఏఐఎన్‌యూ)ని ప్రారంభించనున్నారు. 2018లో జరిగిన ఆసియాన్-భారత్ స్మారక సదస్సులో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఏఐఎన్‌యూ ఏర్పాటును ప్రకటించారు. భారత్ మరియు ఆసియాన్ సభ్య దేశాల్లోని విద్యా మరియు పరిశోధన సంస్థల మధ్య భాగస్వామ్యం ద్వారా కీలక మేధోసంపత్తి నెట్‌వర్క్‌ను నెలకొల్పడానికి భారత్ మరియు ఆసియాన్‌లలోని దిగ్గజ సంస్థల కన్సార్షియంగా ఇది పనిచేస్తుంది. భారత్ నుంచి నలందా యూనివర్సిటీ మరియు ఆసియాన్ నుంచి ఆసియాన్ యూనివర్సిటీ నెట్‌వర్క్ ద్వారా ఈ ఏఐఎన్‌యూ అమలు చేయబడుతుంది.

విద్యాపరమైన మరియు ప్రజా కనెక్టివిటీని మెరుగుపరచడం, సంస్థాగత లింకులను ఏర్పరచడం అలాగే ఆసియాన్-భారత్ భాగస్వామ్యం నాలుగో దశాబ్దంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంతో సహా ఆసియాన్-భారత్ సంబంధాలను బలోపేతం చేయడంపై ఆసియాన్‌తో ఎంఒఎస్ చర్చలు కూడా జరుపుతారు.

**న్యూఢిల్లీ**

**ఆగస్ట్ 27, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.